క్లుప్తంగా

చెన్నూర్ ఎమ్మెల్యేను కలిసిన జీఎం


ఎమ్మెల్యే వివేక్‌కు పూలమొక్క అందిస్తున్న జీఎం మనోహర్

మందమర్రిరూరల్: చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను మంచిర్యాలలో మందమర్రి ఏరియా జీఎం మనోహర్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏరియాలోని సింగరేణి పరిస్థితులపై చర్చించినట్లు జీఎం పేర్కొన్నారు.

విజేతగా రాళ్లపేట క్రికెట్ జట్టు


విజేతలకు నగదు, షీల్డ్ అందజేస్తున్న రాంచందర్, తదితరులు

బెల్లంపల్లిరూరల్: మండలంలోని కాశిరెడ్డిపల్లి గ్రామంలో మార్త రమేశ్ మెమోరియల్ ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిసింది. వారం పాటు జరిగిన పోటీల్లో 18 టీమ్‌లు పాల్గొన్నాయి. ఫైనల్‌మ్యాచ్ రాళ్లపేట, బోయపల్లి గ్రామాల జట్ల మధ్య జరిగిన పోటీలు హోరాహోరీగా సాగింది. ఇందులో రాళ్లపేట క్రికెట్ జట్టు విన్నర్స్‌గా, బోయపల్లి క్రికెట్ టీమ్ రన్నర్స్‌గా నిలిచాయి. ఏఎంసీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి తదితరులు విజేత జట్టుకు రూ.20వేలు నగదు, షీల్డ్, రన్నర్స్‌గా నిలిచిన జట్టుకు రూ.10 వేలు నగదు, షీల్డ్ అందజేశారు. నిర్వాహకులు మార్తబాపు, నాయకులు స్వామి, సురేష్, రాజయ్య, సత్యం, నారాయణ పాల్గొన్నారు.

బలరాం ఎంపికపై హర్షం

శ్రీరాంపూర్: సింగరేణి నూతన సీఎండీగా డైరెక్టర్ ఎస్.బలరాంను నియమించడంపై సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు హర్షంవ్యక్తం చేశారు. బుధవారం నస్పూర్ కాలనీలోని అసోసియేషన్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి తమ హర్షాన్ని ప్రకటించారు. సమర్థుడైన అధికారికి సీఎండీ పదవి కట్టబెట్టినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ ఏరియా ఉపాధ్యక్షుడు డేగల ప్రవీణ్‌కుమార్, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు దారావత్ రాజేశ్, నాయకులు సుమన్, అంది వెంకటేశ్, దేవి శ్రీనాథ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

కోరం లేక సమావేశం వాయిదా

జన్నారం: కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. మండలపరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ సరోజన అధ్యక్షతన బుధవారం జరగాల్సిన సమావేశానికి తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో అరుణరాణి హాజరయ్యారు. మధ్యాహ్నం 12.30 గంటల వరకు సభ్యులు హాజరుకాకపోవడం వల్ల సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించారు. ఓ వైపు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం, మరోవైపు బీఆర్ఎస్ ఎంపీటీసీలు హాజరు కాకపోవడం వల్ల సభ్యుల సంఖ్య తగ్గింది. కేవలం ఇద్దరు ఎంపీటీసీలు, ముగ్గురు సర్పంచులు సమావేశానికి హాజరయ్యారు. దీంతో వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. సమావేశం తిరిగి నిర్వహించే తేదిని త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

బెల్లంపల్లి: ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆర్డీవో హరికృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. కొందరు సమయానికి రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగుల సమయపాలన విషయంలో కలెక్టర్ సీరియస్‌గా ఉన్నారని, ఎవరైనా బేఖాతరు చేస్తే చర్యలు ఉంటాయని ఆర్డీవో హెచ్చరించారు.

ఆర్థికసాయం అందజేత

నస్పూర్: రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద కోల్పోయిన కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలోని సీసీసీ సింగరేణి పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థి డప్పు (శ్రీరాముల) సమ్మయ్య గతనెల 20న రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న 1998–99 పదో తరగతి బ్యాచ్ మిత్రులు తలో చెయ్యివేసి రూ.75 వేలు జమ చేసి బుధవారం మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు.


భీమారంలో నివాళులర్పిస్తున్న తహసీల్దార్ విశ్వంబర్


మంచిర్యాలటౌన్: బీజేపీ కార్యాలయంలో..


జన్నారం: పూలమాలలు వేస్తున్న బీసీ సంఘ నాయకులు


చెన్నూర్‌లో పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి


కోటపల్లి: కేజీబీవీలో..


మంచిర్యాలఅర్బన్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..


కాసిపేట: నాయకపుగూడలో..


రామకృష్ణాపూర్: నివాళులర్పిస్తున్న నాయకులు


హాజీపూర్ మండలం దొనబండ ప్రభుత్వ పాఠశాలలో..

మంచిర్యాలటౌన్: సావిత్రీబాయి పూలే 193వ జయంతిని జిల్లావ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, పార్టీల కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లాకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ డి. సుమతి, వైస్ ప్రిన్సిపాల్ శివలీల, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ వి.స్వప్న, యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.జ్యోతి, విద్యార్థినులు పాల్గొన్నారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రీబాయి పూలే జయంతిని జరుపుకుంటామని, మహిళలకు ఆమె చేసిన సేవలను ప్రిన్సిపాల్ కొనియాడారు.

- జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, నాయకులు రజనీశ్ జైన్, బోయిని హరికృష్ణ, ఆంజనేయులు, సతీశ్‌రావు, బొద్దున మల్లేశ్, ముదాం మల్లేశ్, నాగుల రాజన్న, పల్లి రాకేశ్, కొండ వెంకటేశ్ పాల్గొన్నారు.
- రాముని చెరువు కట్టపై సావిత్రీబాయి పూలే జయంతిని రాముని చెరువు వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

చెన్నూర్: పట్టణంలోని సావిత్రీబాయి పూలే విగ్రహానికి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ అర్చనరాంలాల్ గిల్డా, మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు జగన్నాథుల శ్రీనివాస్, సాధనబోయిన కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఈర్ల నారాయణ, చెన్నూరి రాజేశ్, పాతర్ల నాగరాజు, కట్ల లీనా, కవిత పాల్గొన్నారు. ఆదేవిధంగా లయోల పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

శ్రీరాంపూర్: సింగరేణి బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఏరియా కన్వీనర్ పెట్టం లక్ష్మణ్ కొట్టె శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆర్కే 5 గనిపై సావిత్రీ బాయి పూలే జయంతిని నిర్వహించారు. గని మేనేజర్ అబ్దుల్ ఖాదీర్, గని రక్షణాధికారి శివయ్య, డెప్యూటీ మేనేజర్ రాందాస్, సంక్షేమాధికారి రణదీప్‌గౌడ్, పిట్ సెక్రెటరీ నర్సింగరావు, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ లక్కీరెడ్డి సత్యనారాయణ, నాయకులు సదయ్య పాల్గొన్నారు.

మంచిర్యాలఅర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీకాంత్, తిరుపతి, ప్రిన్సిపాల్ రవికుమార్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో దళిత బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కన్వీనర్ పలిగిరి కనకరాజు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

కాసిపేట: కేజీబీవీలో సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. దేవాపూర్ నాయకపుగూడ ప్రాథమిక పాఠశాలలో ఆదివాసీ నాయక్‌పోడ్ సేవాసంఘం ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల జరిగిన వేడుకల్లో నాయకులు పాల్గొన్నారు.

జన్నారం: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సావిత్రీ బాయి పూలే జయంతిని నిర్వహించారు. బీసీ కులాల ఉద్యమ పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ చంద్రయ్య, కరీంనగర్ జిల్లా కన్వీనర్ నర్సింహులు, కోకన్వీనర్లు నర్సయ్య, మల్లయ్య, నర్సాగౌడ్, వెంకటేశ్, శ్రీనివాస్, రవి, రాజేశ్వర్, సంతోష్, కిరణ్, రాజన్న పాల్గొన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని గ్రామాల్లో, దొనబండ జెడ్పీ పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ జిల్లా సభ్యుడు లింగయ్య, సర్పంచ్ జాడి సత్యం, అంబేద్కర్ సంఘం మండల నాయకులు బాపు, రాజేశ్, హెచ్‌ఎం హన్మాండ్లు పాల్గొన్నారు. ముల్కల్ల జెడ్పీ పాఠశాలలో జరిగిన వేడుకల్లో హెచ్‌ఎం గణపతిరెడ్డి, బీసీ ఐక్యవేదిక కన్వీనర్ మనోహర్, న్యాయవాది నరేందర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బెల్లంపల్లిరూరల్: చంద్రవెల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో మహేశ్వరరెడ్డి, నోడల్ అధికారి సాదు లింగయ్య, ఉపాధ్యాయులతో కలిసి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. హెచ్‌ఎం వేణుగోపాల్‌రావు, రమేశ్ కుమార్, వెంకటేశ్వరరావు, శోభారాణి, రాధ లత, విజయలక్ష్మి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమారం: తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో తహసీల్దార్ విశ్వంబర్, సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: పాత బస్టాండ్ ఏరియాలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. బీసీ కుల సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ ఉన్నారు.

కోటపల్లి: మోడల్‌స్కూల్, కేజీబీవీలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, ఎస్‌వో హరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: బావురావుపేట సమీపంలోని రాజన్న కాలనీలో సీపీఎం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు.


దండేపల్లి: వెల్గనూర్‌లో..


మందమర్రిరూరల్: పూలమాల వేస్తున్న సత్యనారాయణ


బెల్లంపల్లిరూరల్: సన్మానిస్తున్న ఎంఈవో


శ్రీరాంపూర్: ఆర్కే 5 గని వద్ద..


రాముని వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో..


చెన్నూర్‌రూరల్: రాజన్న కాలనీలో..


చెన్నూర్‌లో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ


పాతమంచిర్యాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న సిబ్బంది

మంచిర్యాలరూరల్(హాజీపూర్): గ్యారంటీల పథకాల కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. హాజీపూర్ మండలం టీకానపల్లిలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలనలో స్థానికులు దరఖాస్తులు చేసుకున్నారు. ఎంపీడీఓ అబ్దుల్‌హై, పంచాయతీ కార్యదర్శి రఘు పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో బుధవారం 2,760 మంది నుంచి సిబ్బంది దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ఇప్పటివరకు 22,914 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు.

దండేపల్లి: ముత్యంపేట, తాళ్లపేట, రాజుగూడ, కొర్విచెల్మ గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామసభలో ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ నాగరాణి, తహసీల్దార్ సంధ్యరాణి, ఎంపీడీవో మల్లేశ్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి: ఎసన్‌వాయి, సర్వాయిపేట, లక్ష్మీపూర్ గ్రామాల్లో ఎంపీడీవో భాస్కర్ ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీపీ సురేఖ, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

వేమనపల్లి: గొర్లపల్లి, బుయ్యారం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచులు మోర్ల పద్మ, గోగర్ల శ్రీనివాస్, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎంపీవో బాపురావు, డీటీ గోవింద్ పాల్గొన్నారు.

జన్నారం: లింగయ్యపల్లి, కొత్తపేట గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో అరుణరాణి, తహసీల్దార్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

కాసిపేట: గట్రావుపల్లి, దేవాపూర్, వెంకటాపూర్ పంచాయతీల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ భోజన్న, డిప్యూటీ తహసీల్దార్ మాణిక్‌రావు, ఏవో వందన, విద్యుత్‌శాఖ ఏఈ స్వర్ణలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: గంగారం, సుద్దాల, రచ్చపల్లి, ముత్తరావుపల్లి గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీవో అజ్మత్‌అలీ, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

నెన్నెల: పీఆర్టీయూ ఆధ్వర్యంలో నెన్నెల ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కోడూరి శ్రీనివాస్, మల్లాగౌడ్, శ్రీనివాసచారి, మల్లేశ్, రమేశ్, రాజేందర్, రవీందర్, శ్రావణ్, వరప్రసాద్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లి బజారుఏరియా జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను హెచ్‌ఎం రఘుబాబుతో కలిసి ఎంఈవో మహేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రామస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జావీద్, ప్రసన్నకుమార్ ఉన్నారు.

కాసిపేట: కాసిపేట జెడ్పీ పాఠశాలలో క్యాలెండర్‌ను పీఆర్టీయూ గౌరవ అధ్యక్షురాలు శాంకరి, మండల అధ్యక్షుడు రమణారెడ్డి ఆవిష్కరించారు.

జైపూర్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయు క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు ఇన్నారెడ్డి ఆవిష్కరించారు. హెచ్‌ఎం అలీస్‌మాధుర్య, జిల్లా సంఘం బాధ్యుడు సత్తయ్య పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల శోభాయాత్ర


దండేపల్లి: అక్షింతలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

దండేపల్లి: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను దండేపల్లి బస్టాండ్ నుంచి గ్రామంలోని శ్రీరామాలయం వరకు శోభాయాత్రగా తీసుకెళ్లారు. శోభాయాత్రలో పాల్గొన్న వారు కాషాయ జెండాలు చేతపట్టుకుని, శ్రీరామ సంకీర్తనలు ఆలపించారు.మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం రామాలయం వద్ద భక్తులు, ప్రజలకు అక్షింతలు పంపిణీ చేశారు.

జన్నారం: కిష్టాపూర్, మందపెల్లి, చర్లపల్లి గ్రామాల్లో అయోధ్య అక్షింతలు బుధవారం చేరుకోగా గ్రామస్తులు మంగళహారతులు స్వాగతం పలికారు.

వేమనపల్లి: మండల కేంద్రంతోపాటు కేతన్‌పల్లి, కల్మలపేట గ్రామాల్లో అయోధ్య అక్షింతలను బుధవారం భక్తులు శోభాయాత్రగా వీధుల్లో ఊరేగించారు. సర్పంచులు మధుకర్, దుర్గక్క, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్ పాల్గొన్నారు.

భీమారం: అయోధ్య రాములోరి అక్షింతలను కోదండరామాలయం నుంచి నిర్వాహకులు బుధవారం ఊరేగింపుగా తీసుకెళ్లారు. ప్రతి ఇంటి వద్ద మంగళ హారతులతో స్వాగతం పలికారు.

చెన్నూర్‌రూరల్: కాచన్‌పల్లిలో బుధవారం అయోధ్య అక్షింతలకు ప్రజలు స్వాగతం పలికారు. గ్రామ పొలిమేర నుంచి హనుమాన్ ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. రాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి వేషధారణల్లో అక్షింతలను తీసుకెళ్లారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.

చెరువు ఎఫ్‌టీఎల్‌పై సర్వే


సర్వే చేస్తున్న అధికారులు

భీమారం: మండల కేంద్రంలోని ఊరచెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్‌ట్యాంక్ లెవల్)ని గుర్తించేందుకు బుధవారం ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కలిసి సర్వే చేశారు. భీమారం బస్టాండ్ సమీపంలో సర్వేనెంబర్ 570లో 14 ఎకరాల్లో చెరువు నిర్మించారు. అయితే చెరువు ఆక్రమణకు గురైందని గత రెండేళ్ల క్రితం పలువురు హైకోర్టులో కేసు వేశారు. దీంతో అప్పటి కలెక్టర్ భారతిహోళికేరి ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి సర్వే నిర్వహించారు. పలు హద్దురాళ్లు వేస్తామని చెప్పారు. తిరిగి ఇటీవల మరో వ్యక్తి ఈ విషయంలో ఫిర్యాదు చేయడంతో మరోసారి సర్వే చేసేందుకు అధికారులు వచ్చారు. గతంలో చెరువు శిఖం భూమిలో మాత్రమే సర్వే చేశారు. ఈసారి ఎఫ్‌టీఎల్ సరిహద్దు గుర్తించేందుకు ఇరిగేషన్‌శాఖ డీఈ శారద, విశ్వంబర్, సర్వేయర్ నాగరాజు బృందం సర్వే చేస్తుండగా రైతు ప్రకాశ్‌రెడ్డి అభ్యంతరం తెలిపారు. మరోసారి సర్వే చేస్తామని డీఈ తెలిపారు.

అక్రమ ఫెన్సింగ్ తొలగింపు

తాండూర్: మండలంలోని మాదారం టౌన్‌షిప్ సింగరేణి కంపెనీ భూమిలో అక్రమంగా నిర్మాణం చేసిన ఫెన్సింగ్‌ను బుధవారం సింగరేణి ఎస్అండ్‌పీసీ సిబ్బంది తొలగించారు. మాదారం టౌన్‌షిప్ సీఈఆర్ క్లబ్ ఎదురుగా ఉన్న ఖాళీస్థలంలో ఇటీవల ఓ షెడ్‌ను నిర్మాణం చేసి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. సింగరేణి కంపెనీ స్థలాన్ని మాదారం సర్పంచ్ భర్త ఆక్రమించాడని పలువురు వార్డుసభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎస్అండ్‌పీసీ అధికారుల ఆదేశాలతో సిబ్బంది షెడ్‌ను తొలగించే చర్యలు చేపట్టారు. సర్పంచ్ దరావత్ సాగరిక అక్కడికి చేరుకుని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ షెడ్ లక్ష్మిదని, కూల్చవద్దని సూచించారు. కాగా, కంపెనీ స్థలంలో అనుమతి లేకుండా కట్టడాలు చేపట్టవద్దని వెంటనే తొలగించాలని లేకపోతే మరుసటిరోజు వచ్చి కూల్చివేస్తామని సిబ్బంది చెప్పి వెళ్లారు.

సంక్షిప్త వార్తలు

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బెల్లంపల్లి: ఏఎంసీ క్రీడామైదానంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ గురువారం ఉదయం 10 గంటలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేస్తారని ఆర్డీవో హరికృష్ణ తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

బదిలీపై వెళ్తున్న హెచ్‌ఎంకు సన్మానం

భీమిని: కన్నెపల్లి మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం సుభాష్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయన్ను ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు బుధవారం సన్మానించారు. జెడ్పీటీసీ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పుల్లూరి రాజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

లక్సెట్టిపేట: మండలంలోని జెండావెంకటాపూర్ గ్రామానికి చెందిన నిరుపేదలకు అమ్మ ప్రథమ చికిత్స కేంద్రం నిర్వాహకుల ఆధ్వర్యంలో సీఐ క్రిష్ణ, ఎస్సై లక్ష్మణ్‌తో దుప్పట్లు అందజేశారు.

బీఎంఎస్‌లో చేరిక

జైపూర్: జైపూర్ ఎస్టీపీపీలో సివిల్, ఫారెస్టులో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పలువురు బుధవారం బీఎంఎస్‌లో చేరారు. బీఎంఎస్ అధ్యక్షుడు సత్తయ్య, బీఎంఎస్ ఎస్టీపీపీ జాయింట్ సెక్రెటరీ పాత శివ ఆధ్వర్యంలో పలువు కార్మికులు చేరారు.

రుణాలు త్వరగా మంజూరు చేయాలి

కోటపల్లి: మండలంలోని షెడ్యూల్ తెగలు కార్పొరేషన్ ద్వారా 40 మంది లబ్ధిదారులకు రుణాలు త్వరగా మంజూరు చేయాలని ఎంపీపీ సురేఖ కోరారు. ఈ మేరకు జిల్లా ఐటీడీఏ ఇన్‌చార్జి గంగరామ్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు.

శబరికి బయల్దేరిన స్వాములు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ కాలనీకి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు బుధవారం శబరికి బయల్దేరారు. అంతకుముందు అఖిల భారతీయ ధర్మ ప్రచార సభ శ్రీరాంపూర్ కమిటీ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. గురుస్వామి నరహరి శర్మ వారికి ఇరుముడి కట్టారు. శ్రీరాంపూర్ కాలనీ నుంచి బస్టాండ్ వరకు మంగళవాయిద్యాలు నడుమ శోభాయాత్ర నిర్వహించి వాహనంలో శబరికి వెళ్లారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

మంచిర్యాలటౌన్: సాంఘిక సంక్షేమ గురుకుల, గిరిజన సంక్షేమ వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధారణ గురుకుల విద్యాసంస్థల్లో 2024–25 విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంచిర్యాల గురుకుల కళాశాల కరస్పాండెంట్ కె. మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు గడవు ఉందని పేర్కొన్నారు.

ఉచిత షుగర్, బీపీ పరీక్షలు

జన్నారం: మండలంలోని చింతలపల్లిలో బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 160 మందికి ఉచిత షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు.

భూమి పూజ

లక్సెట్టిపేట మండల కేంద్రంలోని సినిమా థియేటర్ రోడ్‌లో అతిరుద్ర మహాయాగం కోసం మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య భూమిపూజ చేశారు. వైస్ చైర్మన్ పాడేటి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

తాండూర్: సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తాండూర్ ఎస్సై రాజశేఖర్ అన్నారు. మండలంలోని తంగళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి డయల్ చేసి వివరాలు తెలపాలని వివరించారు.

రామకృష్ణాపూర్: పట్టణంలోని ఎస్ఆర్‌కే పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలపై పట్టణ ఎస్సై రాజశేఖర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

జైపూర్: ఇందారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, మత్తుపదార్థాల నిర్మూలన, షీ టీమ్‌లపై అవగాహన కల్పించారు. ఎస్సై ఉపేందర్‌రావు మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.